

ఓల్డుబోయినపల్లిలో రేషన్ కార్డుల కోసం సర్వే చేస్తున్న ఏఈఈ ఆశ

కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వే

ఓల్డుబోయినపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో రేషన్ కార్డుల సర్వే మూడవ రోజుకు చేరుకుంది. డివిజన్ ఏఈఈ గుడిమళ్ల ఆశ నేతృత్వంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఇతర సిబ్బందితో కలిసి దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారి వివరాలు తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మొత్తం 429 మంది దరఖాస్తు చేసుకోగా శనివారం 42 మంది వివరాలను తీసుకున్నట్లు ఏఈఈ ఆశ తెలిపారు. మూడు రోజుల్లో మొత్తం 133 రేషన్ కార్డుల సర్వే పూర్తయినట్లు ఆమె వివరించారు. బాలానగర్ డివిజన్‌లో 289 దరఖాస్తు చేసుకోగా శనివారం వరకు 107, ఫతేనగర్ డివిజన్‌లో 174 మంది దరఖాస్తు చేసుకోగా శనివారం వరకు 127 మంది రేషన్ కార్డుల సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాములుకు అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

బాలానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. ఫిరోజ్‌గూడాకు చెందిన చాకలి రాములు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కోసం దరఖాస్తు చేసుకోగా ఆయనకు రూ. 60,000 మంజూరయింది. కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శనివారం తన కార్యాలయంలో రాములుకు చెక్కును అందజేశాడు.

కుష్ఠు బాధితులకు నిత్యావసరాల పంపిణీ

అల్లాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పర్వత్ నగర్, రాజీవ్ గాంధీ నగర్‌లలో నివాసముంటున్న సుమారు 170 మంది కుష్ఠు బాధితులకు గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసరాల పంపిణీ చేశారు. పర్వత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబా జాహెద్ షరీఫ్ కూడా పాల్గొన్న ఈ నిత్యావసరాల వితరణ కార్యక్రమంలో భాగంగా కుష్ఠువ్యాధి బారిన పడిన వారికి రేషన్‌తో పాటు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 'స్లాప్-టిస్' లెప్రొసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రమేష్, సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతీష్ పాల్గొన్నారు. బాధితులను ఆదరించిన సంస్థకు కృతజ్ఞతలంటూ మణెమ్మ, పి.అంకమ్మ దాతలను కొనియాడారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్‌ను కలిసిన కార్తీక్



కార్తీక్‌ను సత్కరిస్తున్న బండిరమేష్

ఫతేనగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఎస్పీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్ శనివారం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్‌ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఎస్పీనగర్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించాలని బండి రమేష్‌ను కార్తీక్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్కె వెంటయ్య, లక్ష్మయ్య, నాగరాజు, సునీల్‌యాదవ్, స్వరూపాగౌడ్, సాయిప్రసాద్, అక్షయ్ పాల్గొన్నారు.



కూల్చివేతకు గురైన అక్రమ నిర్మాణం

అక్రమ నిర్మాణాల కూల్చివేత

హైదర్‌నగర్, జనవరి18(ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రమేష్ అన్నారు. శనివారం కూకట్‌పల్లి ప్రధాన రహదారి బాగ్ అమీర్‌కాలనీలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని పోలీస్ బందోబస్తు మధ్య సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలోని హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి, బాలానగర్ డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణ దారులు నిబంధనల మేరకు నిర్మాణాలు నిర్మించుకోవాలని సూచించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.28, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.27, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.28, కీర రూ.25, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.63, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.32, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ.41, ముల్లంగి రూ.5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ, రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చి బఠాణి రూ.45, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.340, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఓల్డుబోయినపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల నరికివేత కారణంగా పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ ఏడీఈ జి. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్ వెంకటేశ్వర స్టైస్టోన్స్, సీఐఈ బాలానగర్, శ్రీరామ ఎంటర్ ప్రైజెస్, ఎంటీఆర్ టెక్నాలజీ, ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు, శ్రీరామ, ఉషాకంపెనీ డీలక్స్ పెయింట్స్‌లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఐఈ బాలానగర్, ఇండస్ట్రియల్ ఏరియా మెగా పార్కింగ్, రోచెమ్ ఫార్మ, ఎంఎస్ఎంఈడీ, డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు.

తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎన్టీఆర్

దివంగత సీఎం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పలువురు నేతలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన మహనుభావుడు నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే వసంతనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేఎన్‌టీయూ సర్కిల్‌లో అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో వసంతనగర్‌లో జనసేన, టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరినగర్‌లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు నివాళులర్పించారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



వివేకానందనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఎర్రబెల్లి సతీష్‌రావు

బాలానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ విగ్రహానికి బాలానగర్ టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. 29వవర్ధంతి సందర్భంగా బాలానగర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు చిలుకూరి హరిచంద్, విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్, రమణయ్య, సరోజ, పింకీ, సోనీ, రామకృష్ణ, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, జనవరి, 18 (ఆంధ్రజ్యోతి): మూసాపేట 117 డివిజన్‌లో మూసాపేట టీడీపీ నాయకుడు కొత్తపల్లి రాముగౌడ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. మోతీనగర్‌లోని టీడీపీ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, మల్లికార్జున్‌రెడ్డి, హనుమంతరావు, బుల్లయ్యచౌదరి పాల్గొన్నారు.

అల్లాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లో పలువురు అభిమానులు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు 'ఎస్ఎస్' శ్రీనివాస్ రావు, గుణకర రాజు, రాజేశ్వరాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



భాగ్యనగర్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, శ్రీకాంత్

హైదర్‌నగర్,జనవరి18(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లో ఎన్టీఆర్‌కి పలువురు నివాళులు అర్పించారు. హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆల్విన్‌కాలనీలో... ఆల్విన్‌కాలనీ డివిజన్ గుడ్‌విల్ చౌరస్తా దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, అధ్యక్షురాలు శ్రీదేవి పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వివేకానందనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఎర్రబెల్లి సతీష్‌రావు, ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.



శ్రీహరినగర్‌లో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, తదితరులు

కూకట్‌పల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

కూకట్‌పల్లి, జనవరి, 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు నరేందర్‌రెడ్డిని కోరినట్లు బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొనసాగుతున్న పనులు, ప్రధాన సమస్యల పరిష్కారం, ప్రభుత్వ భూములు కాపాడటం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలోనే రూ. 10 కోట్లు మంజూరు చేశారని వాటితో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, పలుచోట్ల సీసీ రోడ్లు పనులు పూర్తిచేశామని, అభివృద్ధికోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లాపూర్ డివిజన్ నాయకుడు మోయినొద్దీన్, ఏఎంసీ డైరెక్టర్ నరసింహయాదవ్, సుంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నరేందర్‌రెడ్డితో మాట్లాడుతున్న కూకట్‌పల్లి కాంగ్రెస్‌నాయకులు

ఫతేనగర్‌లో..

ఫతేనగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): వేం నరేందర్‌రెడ్డిని కూకట్‌పల్లి ఏ బ్లాక్ నాయకులు ఆయన నివాసంలో కలిశారు. ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్లనాగిరెడ్డి కలిసి నాయకులు, కార్యకర్తల పనితీరును వివరించారు.



వాలీబాల్ టోర్నమెంట్ కప్ పోటీలు

కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో 24 నుంచి తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ పోటీల గోడపత్రికను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు విశేష స్పందన

ఫతేనగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల సమస్యలు, వారిచ్చే సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు ప్రయాణికులనుంచి మంచి స్పందన లభించిందని డిపో డీఎం డి.హరి తెలిపారు. కేపీహెచ్‌బీకి చెందిన చంద్రశేఖర్ అనే ప్రయాణికుడు కాచిగూడా నుంచి చర్లపల్లికి బస్సులు నడపాలని కోరినట్లు చెప్పారు. నిజాముద్దీన్ అనే ప్రయాణికుడు 218 నెంబర్ బస్సుల సంఖ్యను పెంచాలని, లింగంపల్లి నుంచి అమీర్‌పేటకు షటిల్ బస్సులు నడపాలని కోరినట్లు డీఎం చెప్పారు. మరికొంత మంది మియాపూర్ నుంచి కొంపల్లి, కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ వైపు బస్సులు నడపాలని కోరారని వై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని వారికి హామీ ఇచ్చినట్లు డీఎం స్పష్టం చేశారు.

జాతీయ కరాటే చాంపియన్‌షిప్ - 2025 ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు



గచ్చిబౌలి, జనవరి18 (ఆంధ్రజ్యోతి): జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఐదురోజుల పాటు నిర్వహించనున్న మొదటి జేకేవీ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్-2025 పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జెకెఎ హెడ్‌క్వార్టర్స్ ఇన్‌స్ట్రర్ 8వ డాన్ ఇమురా షిహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేకేవీ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రర్ రత్న సిహాన్ మాట్లాడుతూ, ఈనెల 18నుంచి 22వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీలో మొదటి మూడు రోజులు జాతీయ స్థాయి క్రీడాకారులకు, రెండు రోజులు అంతర్జాతీయ క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 8నుంచి 72 సంవత్సరాల వయస్సు ఉన్న కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, న్యూజిలాండ్, అమెరికా, శ్రీలంక, రష్యాతో పాటు కజకిస్తాన్‌కు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. భారతదేశంలో ప్రాచుర్యం పొందిన మార్షల్ ఆర్ట్స్, కరాటే ఒకటన్నారు. కరాటే సాధన ఫిట్‌నెస్, బలం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలు అందిస్తుందని పేర్కొన్నారు. తమ అసోసియేషన్‌లో పలువురు జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. ఈ పోటీల్లో 25రాష్ట్రాలకు చెందిన యువత పాల్గొనడం కరాటేకు పెరుగుతున్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జెకెఎ హెడ్‌క్వార్టర్స్, 7వ డాన్‌లు తానియామా షిహాన్, హిరయామా షిహాన్, ఆనంద్ రత్న షిహాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మూట, ముల్లెతో మల్లన్న చెంతకు..

నేడే పట్నంవారం..

- ప్రారంభం కానున్న జానపదుల మహాజాతర
- భక్తజనంతో ఆలయ పరిసరాల కిటకిట
- వసతిగదులు దొరకక భక్తుల ఇబ్బందులు



శనివారం ఆలయం వద్ద భక్తుల రద్దీ

చేర్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జానపదుల జనజాతరకు ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం సిద్ధమైంది. జాతరలో మొదటి ఆదివారం (పట్నంవారం) మల్లన్న దర్శనార్థం హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం సాయంత్రానికి మూటముల్లెతో కొమురవెల్లికి చేరుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు కాళ్లు, చేతులు శుభ్రపరచుకోకుండానే నేరుగా స్వామివారిని ధూళి దర్శనం చేసుకుని ఒడిబియ్యాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మల్లన్నకు బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మల్లన్న ఆలయ గుట్టపై ఉన్న ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించనున్నారు. సోమవారం తోటబావి ప్రాంగణంలో హైదరాబాద్ యాదవసంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం, అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం స్నానాల కోసం తోటబావి, కోడెల స్తంభం, మల్లన్న చెరువు సమీపంలో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ సిద్ధం చేశారు. ధర్మ, ప్రత్యేక, వీఐపీల క్యూలైన్ ఏర్పాటు చేశారు.

కానరాని ఉచిత వాహన సౌకర్యం

కొమురవెల్లి శివారులోనే వాహనాలను ఆపిన నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులను ఆలయం వరకు తీసుకువచ్చేందుకు ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు, ముల్లె, మూటనెత్తినపెట్టుకుని వంట సామగ్రి చేతపట్టుకుని నడుచుకుంటూ వచ్చి తంటాలుపడ్డారు.

చుక్కలనంటిన ప్రైవేటు గదుల అద్దె

ఆలయ పరిధిలోని గదులను దాతలకు కేటాయించగా, భక్తుల రద్దీ కారణంగా ప్రైవేటు గదుల యాజమానులు మూడు రోజులకు రూ.4-8 వేల చొప్పున అద్దె అడ్డగోలుగా వసూలుచే శారు. చిన్నపాటి ఖాళీస్థలంలో తడకలు అడ్డుపెట్టి రూ.2వేలు చొప్పున అద్దెకు ఇచ్చారు. ఆర్థికస్థోమత లేనివారు ఆరుబయట ప్రదేశాలలో గుడారాలు వేసుకోగా, మరికొంతమంది చెట్టు నీడన తలదాచుకున్నారు.

ఫ్లెక్సీలపై బీఆర్ఎస్, సీపీఎం ఆగ్రహం

ఆలయ రాజగోపుర ఆవరణతోపాటు జనం ఎక్కువగా ఉండే ప్రధాన ప్రదేశాలలో కటౌట్లు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్ చేశారు.

సందడిగా ఇన్‌స్టా మీట్ - 2025





హైదరాబాద్ సిటీ, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఫుడ్, లైఫ్‌స్టైల్, ఫ్యాషన్, ట్రావెల్, టెక్నాలజీ తదితర రంగాల్లో ఇన్‌ఫ్లూయెన్సర్లుగా వెలుగొందుతున్న కంటెంట్ క్రియేటర్లు కొండాపూర్‌లోని క్వాక్ ఏరీనాలో కలుసుకున్నారు. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొనడమే కాదు, తమ ఆలోచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖల ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్ పాల్గొన్నారు. నగరంలో ఇన్‌స్టామీట్ నిర్వహించడం ఇది ఏడవసారని ఫుడ్ ఇన్‌ఫ్లూయెన్సర్ (హైదరాబాద్ ఫుడ్ డైరీస్), ఈ కార్యక్రమ నిర్వాహకుడు జుబేర్ అలీ అన్నారు. నగరంలో ఇటీవలి కాలంలో రెస్టారెంట్లు, పబ్‌లు, లాంజ్‌లు పెరుగుతున్నందున తమకు అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ప్రతి సంవత్సరం ఈ తరహా మీట్‌లను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దొడ్ల రామకృష్ణగౌడ్

గర్భిణులకు పౌష్టికాహారం

హైదర్‌నగర్, జనవరి18(ఆంధ్రజ్యోతి): ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకోటి పుస్తకాలు, గర్భిణులకు పండ్లు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, వెంకటేష్‌గౌడ్, శివరాజ్‌గౌడ్, చారి, రాంరెడ్డి, కొండారెడ్డి, రమేష్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డు స్థలాల్లో వేలం అడ్డుకుంటాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రజా అవసరాల కోసం వదిలేయాల్సిన స్థలాలను హౌసింగ్ బోర్డు అధికారులు వేలంలో పెట్టడం ఏంటని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో స్థానిక అవసరాల కోసం వదిలేయాల్సిన స్థలాన్ని తాజాగా వేలంపాట జాబితాలో చేర్చడంపై కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క గజమైనా అమ్మామా? అన్నారు. 100 గజాలలోపు ఉన్న స్థలాలను వేలం వేయడం ఏంటని ప్రశ్నించారు. ఈనెల 24న వేసే వేలాన్ని అడ్డుకుంటామని వేలం జాబితాలో ఇచ్చిన స్థలాలపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఎవరైనా స్థలం పాడుకున్నా వాటిల్లో నిర్మాణాలు చేపట్టనివ్వమని స్పష్టం చేశారు. 'మీకు.. నేను, కార్పొరేటర్ అండగా ఉంటాం అని కాలనీ వాసులకు ఆయన భరోసా' ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, మందలపు సాయిబాబు చౌదరి, గౌరవరపు హనుమంతరావు, గంగూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం : యుగంధర్‌రెడ్డి

బాలానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవిస్తుంటే వారి ఆకాంక్షలకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ పాలనలో హౌసింగ్‌బోర్డు కాలనీకి గండం ఏర్పడిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అనడం హాస్యాస్పదంగా ఉన్నదని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే అది జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోకాపేటతో పాటు మరికొన్ని భూములను అప్పనంగా అమ్మడం నిజం కాదా అని ప్రశ్నించారు. టెండర్ ద్వారా దక్కించుకున్న భూముల్లో ఇండ్లు కట్టుకోనివ్వమని సాక్షాత్తు ఎమ్మెల్యే బహిరంగంగా మీడియా ద్వారా ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

జాతీయ కరాటే చాంపియన్‌షిప్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్యఅతిథులు

గచ్చిబౌలి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఐదురోజుల పాటు నిర్వహించనున్న మొదటి జేకేవీ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్-2025 పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జేకేఏ హెడ్‌క్వార్టర్స్ ఇన్‌స్ట్రర్ 8వ డాన్ ఇమురా షిహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేకేవీ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రర్ రత్న సిహాన్ మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు జరిగే ఈపోటీలో మొదటి మూడు రోజులు జాతీయ స్థాయి క్రీడాకారులకు, రెండు రోజులు అంతర్జాతీయ క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 8నుంచి 72సంవత్సరాల వయస్సు ఉన్న కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, న్యూజిలాండ్, అమెరికా శ్రీలంక, రష్యాతో పాటు కజకిస్తాన్‌కు చెందిన పలువురు కారాటే క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. భారతదేశంలో ప్రాచూర్యం పొందిన మార్షల్ ఆర్ట్స్, కరాటే ఒకటన్నారు. ఈ పోటీల్లో 25రాష్ట్రాలకు చెందిన యువత పాల్గొనడం కరాటేకు పెరుగుతున్న ప్రజాదరణకు నిదర్శనమనాను. కార్యకరమంలో జేకెఎ హెడ్‌క్వార్టర్స్ , 7వ డాన్‌లు తానియామా షిహాన్, హిరయామా షిహాన్, ఆనంద్ రత్న షిహాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అగ్రస్థానంలో స్వింగ్ కింగ్స్ టీమ్

• హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్



కింగ్స్ జట్టు గోల్ఫర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ తొలిరోజు పోటీల్లో సింథోకెమ్ స్వింగ్ కింగ్స్‌జట్టు అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. శనివారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో ప్రారంభమైన ఈ పోటీల్లో తొలిరోజు ఆట ముగిసేసరికి కింగ్స్ జట్టు 196 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలవగా, కాంటినెంటల్ వారియర్స్ జట్టు 190పాయింట్లతో ద్వితీయ స్థానం దక్కించుకుంది. వివేక్ వర్మ(35పాయింట్లు) 'ప్లేయర్ ఆఫ్ ద డే'గా నిలిచాడు.

పేద మహిళకు ఆర్థిక సాయం



మహిళకు ఆర్థిక సహాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

చందానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పేద మహిళలకు ఆర్థిక సహాయం చేయడం ఆనందాన్ని కలుగుతోందని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని అల్మాన్‌గూడకు చెందిన ఉమాదేవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాని తెలుసుకున్న కొండ విజయ్‌కుమార్ శనివారం ఆమెకు హుడాకాలనీ కార్యాలయంలో రూ.10వెలు అందజేశారు. కార్యకమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న రామకృష్ణగౌడ్ తదితరులు

హైదర్‌నగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో శనివారం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకోటి పుస్తకాలు, గర్భిణులకు పండ్లు, పౌష్టిహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, వెంకటేష్‌గౌడ్, శివరాజ్‌గౌడ్, చారి, రాంరెడ్డి, కొండారెడ్డి, రమేష్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హుడా మయూరినగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు శ్రీకాంత్, శ్రీనివాసరావు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ఇన్‌చార్జిలు జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్



వివేకానందనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

మియాపూర్/ చందానగర్/ హైదర్‌నగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగుజాతీ కీర్తిని ప్రపంచానికి చాటిన తెలుగు వెలుగు నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు, పార్టీలకు అతీతంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మియాపూర్ డివిజన్ హుడా మయూరినగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన వర్థంతి వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ఇన్‌చార్జిలు జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సినీ పరిశ్రమలో కథా నాయకుడిగా, రాజకీయల్లో తిరుగులేని శక్తి తన ముద్రవేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కూన సత్యంగౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, ఉరిటి వెంకట్‌రావు, మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, నాగేశ్వరరావు, నరేందర్‌గౌడ్, కొడాలి శ్రీధర్, రాజేష్, రమేష్, స్వరూప్, ఆనందరావు, రాము, వాసు నర్సింహ, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

● మియాపూర్ జయప్రకాష్‌నారాయణ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానికులు కృష్ణంరాజు, జనార్దన్‌రావు, బలరాం, ఎస్ఆర్ వెంకటేశ్వరరావు, సూర్యదేవర శ్రీనివాస్, చి.శ్రీనివాస్, రమేష్, నరేంద్ర, కిరణ్, జింత్రే, బాబురెడ్డి, రవిరెడ్డి, జగదీష్‌రెడ్డి, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

● మియాపూర్‌లోని సోని ఫంక్షన్‌హాల్‌లో పలువురు నాయకులు ఎన్టీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర నాయకులు టీడీ జనార్దన్, నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ఇన్‌చార్జిలు జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరుకాగా, పలువురు నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

● చందానగర్ హుడాకాలనీలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ట వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

● హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రక్తదానం చేశారు.

● ఆల్విన్‌కాలనీ డివిజన్ గుడ్‌విల్ చౌరస్తా దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, అధ్యక్షురాలు శ్రీదేవి పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఎర్రబెల్లి సతీష్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందనగర్‌లోని ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



చందానగర్ హుడాకాలనీలోఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటేష్‌గౌడ్, నాయకులు




వివేకానందనగర్‌లో నివాళులర్పిస్తున్న భాస్కర్‌రావు, సతీష్‌రావు



మియాపూర్‌లోని సోని ఫంక్షన్‌హాల్‌లో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర నాయకులు జనార్దన్, చిత్రంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ఇన్‌చార్జిలు జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్



ఆల్విన్‌కాలనీ డివిజన్ గుడ్‌విల్ చౌరస్తా దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, అధ్యక్షురాలు శ్రీదేవి





డ్రోన్ షో.. హైదరాబాద్‌లోని టీ హబ్ వద్ద మార్కెట్‌లో తమ ప్రవేశాన్ని సూచిస్తూ డ్రోన్ షోను నిర్వహించిన గోద్రెజ్ ప్రాపర్టీస్ సమస్థ

డి సన్స్ పటోలా వస్త్ర ప్రదర్శన ప్రారంభం



పటోలా వస్త్ర ప్రదర్శన ప్రారంభిస్తున్న నగర సామాజికవేత్త అలేఖ్యరెడ్డి

బంజారాహిల్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శనను నగర సామాజికవేత్త అలేఖ్యరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు ముఖ్యంగా పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్ర ఉత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ సందర్శించి, చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ.. నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈనెల 27 వరకు కొనసాగనున్న ప్రదర్శనలో పటాన్ పటోలా, బనారసి, జరీ కోట, చందేరి, కశ్మీరీ, మహేశ్వరి, వెంకటగిరి పట్టు, కంచి పట్టు, డ్రెస్ మెటీరియల్స్ వంటి 10 వేల రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంటాయని, సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుంచి ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు.

సందడిగా ఇన్‌స్టా మీట్ -2025





హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫుడ్, లైఫ్‌స్టైల్, ఫ్యాషన్, ట్రావెల్, టెక్నాలజీ తదితర రంగాల్లో ఇన్‌ఫ్లూయెన్సర్లుగా వెలుగొందుతున్న కంటెంట్ క్రియేటర్లు కొండాపూర్‌లోని క్వాక్ ఏరీనాలో కలుసుకున్నారు. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది కి పైగా ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొనడ మే కాదు, తమ ఆలోచనలను పంచుకున్నా రు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖల ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్ పాల్గొన్నారు. నగరంలో ఇన్‌స్టామీట్ నిర్వహించడం ఇది ఏడవసారని ఫుడ్ ఇన్‌ఫ్లుయెన్సర్ (హైదరాబాద్ ఫుడ్ డైరీస్), ఈ కార్యక్రమ నిర్వాహకుడు జుబేర్ అలీ అన్నారు. నగరంలో ఇటీవలి కాలంలో రెస్టారెంట్లు, పబ్‌లు, లాంజ్‌లు పెరుగుతున్నందున తమకు అవకాశాలు అధికంగా ఉండే అవకాశాలున్నాయన్నారు. ప్రతి సంవత్సరం ఈ తరహా మీట్‌లను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

21న వార్డు సభలు

చందానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సమాజిక, ఆర్థిక కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారులను వార్డు సభల ద్వారానే ఎంపిక జరుగుతుందని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు ఆయా డివిజన్ వార్డు కార్యాలయాల్లో సభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అందుకు గాను వార్డుల వారీగా నోడల్ అధికారులను నియమించమని ఆయన తెలిపారు. మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్లకు విజయ్‌కుమార్, కె.కృష్ణ, సి.నాగరాజ, ఎం.గిరి కాగా అసిస్టెంట్ నోడల్ అధికారులుగా ఎన్.ప్రశాంత్, సంతోష్, ప్రతాప్, సంతోష్‌రెడ్డిని నియమించామని ఉపకమిషనర్ తెలిపారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం

హైదర్‌నగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రమేష్ అన్నారు. శనివారం కూకట్‌పల్లి ప్రధాన రహదారి బాగ్ అమీర్‌కాలనీలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని పోలీస్ బందోబస్తు మధ్య సిబ్బంది కూల్చివేశారు. ఈసందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి, బాలానగర్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణ దారులు నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

రేషన్‌కార్డుల సర్వే 90 శాతం పూర్తి

గచ్చిబౌలి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రేషన్‌కార్డుల సర్వే శనివారం సాయంత్రానికి 90శాతం సర్వే పూర్తైనట్లు తెలుస్తోంది. మరో 10శాతం సర్వే చేయాల్సి ఉంది. ఆదివారం కూడా సర్వే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ముందుగా ప్రకటించిన విధంగా ప్రతి నియోజకవర్గానికి 3000 రేషన్‌కార్డులు ఇస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అర్హులైన వారిని గుర్తించి 3000 రేషన్‌కార్డులు ఇస్తారని తెలుస్తోంది. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోనే 1575 దరఖాస్తులు వచ్చాయి. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బంది ప్రతి దరఖాస్తు దారుడి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం... సొంత ఇల్లు ఉన్నవారికి, కారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ చేసిన వారిని అనర్హులుగా గుర్తిస్తారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు పంపుతామని, మళ్లీ వారు సేకరించిన వివరాలు నిజమాకాదా అని రీసర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తారని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనా లబ్ధిదారుల ఎంపిక జాబితాను త్వరలో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. అధికారులు సర్వే చేస్తున్న ప్రకారం... 50 మంది దరఖాస్తు దారులు అనర్హులు అవుతున్నారని తెలుస్తోంది. సొంత ఇల్లు, కార్లు ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ చేసిన వారు ఉన్నారని, వారందరూ అనర్హులుగా గుర్తించారు. 1575 దరఖాస్తులు రాగా 90శాతం దరఖాస్తుల సర్వే పూర్తయిందని మరో 10శాతం ఆదివారం సెలవు అయినపట్టికీ సర్వే పూర్తిచేస్తామని అధికారులు పేర్కొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గానికి 3వేల రేషన్ కార్డులు..

ప్రభుత్వం ముందుగానే ప్రకటించిన విధంగా శేరిలింపల్లికి 3వేల కొత్త రేషన్ కార్డులు వస్తామని తెలుస్తోంది. శేరిలింగంపల్లి సర్కిల్ 1575 మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు సగానికిపైగా అనర్హులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ సర్వే రిపోర్టు పౌరశాఖకు పంపితే వారు తిరిగి మళ్లీ సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ లెక్కలు చూస్తుంటే శేరిలింగంపల్లి సర్కిల్ నుంచి 500నుంచి 600మందిని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. చందానగర్ సర్కిల్ పరిధిలో 4 వార్డుల నుంచి 2150వచ్చాయి. సుమారు 1000మంది అర్హులు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కూకట్‌పల్లి సర్కిల్ నుంచి హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్లు శేరిలింగంపల్లి నియోజకవర్గం కిందకే వస్తాయి. ఈమూడు సర్కిళ్ల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈనెల 21నుంచి 26వ తేదీ వరకు డివిజన్ల వారీగా అధికారులు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈసమావేశాల్లో రేషన్ కార్డుల జాబితా ప్రదర్శిస్తారు. సమావేశాల్లో స్థానికంగా పూర్తిగా లబ్ధిదారుల వివరాలు తెలుస్తాయని, తర్వాతే తుది జాబితా వెలువడుతోందని అధికారులు పేర్కొంటున్నారు.

ఆహ్లాదం.. ఆరోగ్యం..

- నాడు పిచ్చి మొక్కలతో దుర్గంధంగా ఉన్న పార్కు
- నేడు ఆరోగ్య ప్రదాయని, ఆహ్లాదానికి నిలయం..
- అభివృద్ధి చెందిన జీహెచ్ఎంసీ పార్క్
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు

చందానగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ శిల్పాఎన్‌క్లేవ్, డిఫెన్స్ కాలనీల మధ్య ఉన్న ఖాళీ స్థలం నాడు పిచ్చిమొక్కలు, విష జంతువులకు నిలయంగా ఉండేది. జీహెచ్ఎంసీ పార్క్ అభివృద్ధి, ఓపెన్ జీమ్ ఏర్పాటుతో నేడు ఆరోగ్య ప్రధాయని, ఆహ్లాదానికి నిలయంగా మారింది. కాలనీల ఏర్పాటు సమయంలో కమ్యూనిటీ ఉపయోగార్థం స్థలాన్ని కేటాయించారు. కొన్న సంవత్సరాల వరకు నిరుపయోగంగా ఉండడంతో పలు కాలనీల వాసులు పార్కును అభివృద్ధి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేశారు. పార్కుల్లో మొక్కలునాటి వాటి ఆలనాపాలన చేయడంతో ప్రస్తుతం దట్టమైన అడవిగా, వివిధ రకాల పూల మొక్కలతో ఆహ్లాదాన్ని అందిస్తోంది. ఈ పార్కులో ఓపెన్ జిమ్‌తో పాటు అన్ని రకాల పరికరాలను సమకూర్చడంతో నేడు ఆరోగ్య ప్రధాయనిగా మారింది. ప్రతిరోజూ జనాలతో కిటకిటలాడుతోంది. శిల్పాఎన్‌క్లేవ్, డిఫెన్స్‌కాలనీల వాసులనే కాకుండా పరిసర ప్రాంత వాసులు ఇక్కడికి వచ్చి వాకింగ్‌తో పాటు వ్యాయామం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళ్లలో పిల్లలు మొదలుకొని వృద్ధులు, మహిళలు వ్యాయానికి వస్తున్నారు. సెలవు దినాల్లో కుటుంబ సమేతంగా వచ్చి వివిధ రకాల ఆటలు, వ్యాయామం చేస్తున్నారు. ఇక్కడకొస్తే మంచి వాతావరణం లభిస్తుందని పలువురు అంటున్నారు. పార్కుకు వెళ్లకపోతే ఏదో కోల్పోయామనే భావన వస్తోందన్నారు.



పార్కులో ఆటలు ఆడుతున్న సందర్శకులు







పార్కులో వ్యాయామం చేస్తున్న వృద్ధులు, చిన్నారులు

రోజూ వాకింగ్, వ్యాయామం చేస్తాను



ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పార్కులో వాకింగ్ గంటసేపు చేసి వ్యాయమం చేస్తున్నాను. సెలవు రోజుల్లో కుటుంబ సమ్మేతంగా పార్కుకొస్తాం. గతంలో వివిధ రకాల శారీరక రుగ్మతలతో బాధపడేవాడిని ఇప్పుడు అలాంటివి ఏమీలేవు. పార్కుకు రాకపోతే ఆ రోజు ఏదో కోల్పోయామనే భావన ఏర్పడుతోంది. పార్కును ఉపయోగించుకొని మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని భావిస్తున్నాను.

- శంకర్, ఫ్రెండ్స్ కాలనీవాసి

ఆహ్లాదం కలుగుతోంది



పార్కులో అన్నిరకాల పూల మొక్కలు, చెట్లు ఉండడంతో అడవిని తలపిస్తోంది. దానికి తోడు జీహెచ్ఎంసీ అన్ని రకాల వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయడంతో శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతోంది. సెలవు దినాల్లో స్నేహితులతో వచ్చి కొంతసేపు వాకింగ్, మరికొంత సేపు వ్యాయమం చేస్తూ ప్రకృతిని ఆస్వాదిసున్నాం. ఇక్కడికొస్తే ఎంతో సంతోషంగా ఉంటోంది.

- మురళికృష్ణ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అమీన్‌పూర్

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ప్రగతినగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, టీడీపీ నాయకులు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు రవికిరణ్, వాకలపూడి విజయలక్ష్మి, రవీంద్రనాథ్‌ఠాగూర్, ఎన్టీఆర్ సేవా సంఘం సభ్యులు



ఆదర్శనగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు డి.రామ్మోహనరావు, వీరబాబు, నర్సింగరావు, సాంబశివరావు, జయరామ్, రంగారావు, రాజేష్, అభిమానులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని పలువురు నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నందమూరి తారకరామారావు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



దుండిగల్ మున్సిపల్ చౌరస్తాలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కమ్మ సేవాసంఘం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, కమ్మసంఘం సభ్యులు రవిశంకర్, రంగారావు, వీరబాబు, సురేష్, సంజీవరెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డి.



తాళం వేసిన ఉన్న గాజులరామారం సర్కిల్ ఎంటమాలజీ ఏఈ కార్యాలయం



ఖాళీగా దర్శనమిస్తున్న సర్కిల్ అధికారి కుర్చీ, వెలుగుతున్న దీపాలు

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

- ఎంటమాలజీ ఆఫీసరెవరో తెలియని స్థితితో ప్రజలు

కుత్బుల్లాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : నగర శివారులోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లకు చెందిన ఎంటమాలజీ అధికారుల పని తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను తెలిపేందుకు ఎప్పుడు వెళ్లినా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయని చెబుతున్నారు. గాజులరామారం సర్కిల్ అధికారి ఏకంగా తన చాంబర్‌కు తాళం వేసుకుని వెళ్తారని, ఎప్పుడు వచ్చినా నిరుత్సాహంతో వెనుదిరిగి వెళ్లాల్సిందేనని అక్కడికి వచ్చినవారు వాపోతున్నారు. ఇక మా సమస్యలను పరిష్కరించుకోవడం ఎలా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై ఆంధ్రజ్యోతి శనివారం వెళ్లి చూడగా కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు గది తలుపులు తెరిచి విద్యుత్ దీపాలు వేసి వెళ్లారు. అలాగే గాజులరామారం సర్కిల్ అధికారి తన చాంబర్‌కు తాళం వేసి వెళ్లారు. అధికారుల గైర్హాజరుపై స్థానిక ఉన్నతాధికారులకు తెలిపినా ప్రయోజనంలేదని, జీహెచ్ఎంసీ అధికారులను కలిసి తమ గోడును వినిపిస్తామని పలువురు హెచ్చరిస్తున్నారు.



రహదారిపై పేరుకుపోయిన చెత్త

ఇంకెన్ని రోజులకు చెత్తను తొలగిస్తారు?

పేట్‌బషీరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డంతా చెత్తనే పేరుకుపోయింది. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గుబురుగుట్ట నుంచి గాంధీనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి చౌరస్తాలో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రతీరోజూ చెత్తను తొలగించాల్సిన అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో దారివెంట చెత్త పేరుకుపోయిందని స్థానికులు తెలుపుతున్నారు. చెత్తను తొలగించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

గాజులరామారంలో..

గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ, హెచ్ఏఎల్ ఈస్ట్ కాలనీల మధ్య రోడ్డులో గణేష్ మండపం పక్కన రోడ్డుపక్కనే చెత్త పేరుకుపోయింది. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులైనా చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న తాగునీరు

వృథాగా తాగునీరు

గాజులరామారం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తిని తీర్చే తాగునీరు రోడ్డు పాలవుతోంది. గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం ప్రధాన రహదారిలో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో గత ఐదు రోజుల నుంచి ఈ సమస్య నెలకొని ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి, పైప్‌కు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా రెండవరోజు చిత్తారమ్మ జాతర



చండీహోమంలో పాల్గొన్న ఆలయకమిటీ సభ్యులు

షాపూర్‌నగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గాజులరామారం శ్రీచిత్తారమ్మ దేవి జాతరలో భాగంగా రెండవరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గవ్యాంత పూజలు, మూలమంత్ర జపము, ఆవాహయ దేవతాహోమాలు, చండీహోమం, పూర్ణాహుతి, బలిప్రధానం, ఋత్విక్ సన్మానం తదితర పూజలు నిర్వహించారు. ఆదివారం ప్రధాన జాతర నిర్వహించనుండటంతో భక్తులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ తెలిపారు. పూజల్లో కమిటీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాల్‌రాజ్, డైరెక్టర్లు పీ.క్రిష్టారెడ్డి, జీ.నర్సింహ, ఆర్.సత్తెయ్య, ఆర్.నర్సింహ, పీ.పెంటారెడ్డి, ముఖ్య సలహాదారులు పీ.శంకర్‌రెడ్డి, డీ.ఇంద్రసేనా రెడ్డి, కూన శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రసేనాగుప్త, భక్తులు పాల్గొన్నారు.

కొంపల్లి మున్సిపల్‌లో సర్వే పూర్తి..
21 నుంచి వార్డు సభల ద్వారా అర్హుల ఎంపిక

పేట్‌బషీరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల సర్వే కొంపల్లి మున్సిపల్‌లో అధికార యంత్రాంగం పూర్తి చేసింది. కొద్ది రోజులుగా కొనసాగుతున్న సర్వేలో 350 మందిని 18 వార్డుల్లో ఇంటింటికి వెళ్లి అధికారులు వివరాలు సేకరించి, సంబంధిత యాప్‌లో పొందుపరిచారు. ఈ పథకానికి సొంత స్థలం, బహుళ అంతస్తు భవనాలు, పదవీ విరమణ పొంది పెన్షన్ తీసుకుంటున్నవారు, కారు, ఐటీ రిటర్న్ ఉన్నవారు అర్హులు కారని అధికారులు తెలిపారు. ఈ సర్వే నిర్వహించిన నూతన కార్డులను ఈ నెల 21, 22, 23 తేదీల్లో మున్సిపల్‌లోని 18 వార్డుల్లో సభలు నిర్వహించి, నూతన కార్డును ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వార్డు సభల ఏర్పాటుకు అధికారులు సన్నహాలు చేస్తున్నారు.



రేషన్ కార్డుల సర్వే చేస్తున్న సిబ్బంది

అర్హులైన వారికే రేషన్ కార్డులు

నూతన రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకే అర్హుల ఎంపికను చేపట్టామన్నారు. వార్డు సభలు ఏర్పాటు చేసి, అర్హులైనవారి పేర్లను చదివి, నూతన కార్డులను అందజేస్తామన్నారు.

- శ్రీహరి, కమిషనర్

పార్టీ అభివృద్ధికి పాటుపడే వారికి గుర్తింపు

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు

జీడిమెట్ల, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అన్నారు. శనివారం షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్‌లో మహిళా కాంగ్రెస్ మేడ్చెల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. నూతనంగా నియమితులైన ఇరువురు మహిళలకు నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కష్టపడి పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పీసీసీతో పాటు, నామినేటెడ్ పదవులు కూడా మహిళలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జె.రమ్య, ఎం.సునీత, జ్యోతి పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షురాలిగా ఖనీస్ ఫాతిమా, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలిగా మాధవి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా రామగల్ల రమాదేవి, బీ బ్లాక్ అధ్యక్షురాలుగా సంధ్యరాణి, 121వ డివిజన్ అధ్యక్షురాలుగా తూర్పటి కృష్ణవేణి, 114వ డివిజన్ అధ్యక్షురాలిగా పొన్నం రజిత, 116 డివిజన్‌కు జోజమ్మ, 115 డివిజన్‌కు మారుతి, 117డివిజన్‌కు భారతమ్మ, 118 అధ్యక్షురాలిగా జ్యోతి, 119 డివిజన్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మీ, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ అధ్యక్షురాలిగా సొంటిరెడ్డి చైతన్యరెడ్డి, ఉపాధ్యక్షురాలిగా యాస్మిన్‌బేగం, 129 డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా అమ్మాజీలకు నియామక పత్రాలను అందచేశారు.

వారసత్వ శిలలను రక్షించుకుందాం

దుండిగల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గతానికి వర్తమానానికి అను సంధానమే చరిత్ర అని, చరిత్రలో వారసత్వ శిలలకు ప్రత్యేక స్థానం ఉందని, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు అన్నారు. బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రాకృతిక శిలలను కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకునేవిధంగా చరిత్ర గ్రంథాల సూచికలను తయారు చేస్తే, అవి భవిషత్తు చరిత్రకారులకు ఉపయోగకరంగా ఉపయోగపడుతుందన్నారు. వారసత్వ సంపదను విచ్ఛిన్నం చేయరాదని, అది ప్రకృతిలో అంతర్భగమన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సీపీ ఆచార్య డాక్టర్ శ్రీనివాసన్, రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, డాక్టర్ వనజాఉదయ్ పాల్గొన్నారు.



వారసత్వ శిలల సదస్సులో పాల్గొన్న నిత్యానందరావు

మిలటరీ మద్యం విక్రేత అరెస్ట్

- 26 మద్యం బాటిల్స్ స్వాధీనం

పేట్‌బషీరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మిలటరీ మద్యం బాటిల్స్‌ను విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్ట్ చేసి, అతడి వద్ద 26 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం చింతల్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కాంటముల నాగేందర్‌రావు(59) మాజీ సైనికుడు. ప్రైవేట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కొంత కాలంగా మిలటరీ మద్యాన్ని తీసుకువచ్చి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు అతని ఇంటిపై శనివారం దాడి చేశారు. విక్రయానికి సిద్ధంగా ఉన్న 100 పైపర్స్ 13, ఆరు బ్లాక్ డాగ్, నాలుగు బ్లెండర్స్ ప్రైడ్ బాటిల్స్, మూడు యాంటీక్యుటి మొత్తం 26 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ నిమిత్తం కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.52 వేలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నర్సిరెడ్డి, సబ్-ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, సత్తా, సంజయ్‌లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పేట్‌బషీరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఇంట్లో పేకాటాడుతున్న ఆరుగురిని పోలీ సులు అరెస్టు చేశారు. దేవరాయాంజల్ గ్రామంలో ఇంటిలో పేకాటాడుతున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుంచి రూ.34వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు, రెండు పేకాట కార్డుల సెట్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

ఫిర్యాదు అందుకునే లోపే దొంగను పట్టుకున్న పోలీసులు



సూరి

గాజులరామారం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సూరారం వెంకట్రామ్‌నగర్ కాలనీకి చెందిన విజయ్‌కుమార్ ఈ నెల 14న సంక్రాంతి పండుగకు విజయవాడకు వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన సూరారం సంతోష్‌నగర్‌కు చెందిన పాత నేరస్తుడు తన్నీరు సూరి (19) విజయ్‌కుమార్ ఇంట్లో దొంగతనం చేసి, ఎనిమిది తులాల బంగారం, 15 తులాల వెండిని దోచుకెళ్లాడు. విజయ్‌కుమార్ శనివారం ఇంటికివచ్చి చూడగా ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించాడు. దీంతో ఆయన సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు సూరారం సాయిబాబానగర్ బస్టాండ్ దగ్గర అనుమానస్పదంగా తిరుగుతున్న సూరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అనంతరం వస్తువులను రికవరీ చేసి, దొంగను రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటికి తాళం వేసి, విలువైన వస్తువులను, నగదును ఇంట్లో ఉంచుకోకూడదన్నారు.

జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జర్నలిస్టు సంఘాల వినతి

నల్లకుంట/ఎర్రగడ్డ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మీడియా రంగంలో పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ శనివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కేంద్ర సమాచార, ప్రసారాలశాఖ మంత్రితో చర్చించి కృషిచేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

మూట, ముల్లెతో మల్లన్న చెంతకు..
నేడే పట్నంవారం..

- ప్రారంభం కానున్న జానపదుల మహాజాతర
- భక్తజనంతో ఆలయపరిసరాల కిటకిట
- వసతిగదులు దొరకక భక్తుల ఇబ్బందులు



శనివారం ఆలయం వద్ద భక్తుల రద్దీ

చేర్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జానపదుల జనజాతరకు ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం సిద్ధమైంది. జాతరలో మొదటి ఆదివారం (పట్నంవారం) మల్లన్న దర్శనార్థం హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం సాయంత్రానికి మూటముల్లెతో కొమురవెల్లికి చేరుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు కాళ్లు, చేతులు శుభ్రపరచుకోకుండానే నేరుగా స్వామివారిని ధూళిదర్శనం చేసుకుని ఒడిబియ్యాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆదివారం మల్లన్నకు బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మల్లన్న ఆలయగుట్టపై ఉన్న ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించనున్నారు. సోమవారం తోటబావి ప్రాంగణంలో హైదరాబాద్ యాదవసంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం, అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం స్నానాల కోసం తోటబావి, కోడెల స్తంభం, మల్లన్న చెరువు సమీపంలో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ సిద్ధం చేశారు. ధర్మ, ప్రత్యేక, వీఐపీల క్యూలైన్ ఏర్పాటు చేశారు.

కానరాని ఉచిత వాహన సౌకర్యం

కొమురవెల్లి శివారులోనే వాహనాలను ఆపిన నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులను ఆలయం వరకు తీసుకువచ్చేందుకు ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు, ముల్లె, మూటనెత్తినపెట్టుకుని వంట సామగ్రి చేతపట్టుకుని నడుచుకుంటూ వచ్చి తంటాలుపడ్డారు.

చుక్కలనంటిన ప్రైవేటు గదుల అద్దె

ఆలయ పరిధిలోని గదులను దాతలకు కేటాయించగా, భక్తులరద్దీ కారణంగా ప్రైవేటు గదుల యాజమానులు మూడు రోజులకు రూ.4-8 వేల చొప్పున అద్దె అడ్డగోలుగా వసూలుచేశారు. చిన్నపాటి ఖాళీస్థలంలో తడకలు అడ్డుపెట్టి రూ.2వేలు చొప్పున అద్దెకు ఇచ్చారు. ఆర్థికస్థోమత లేనివారు ఆరుబయట ప్రదేశాలలో గుడారాలు వేసుకోగా, మరికొంతమంది చెట్టు నీడన తలదాచుకున్నారు.

ఫ్లెక్సీలపై బీఆర్ఎస్, సీపీఎం ఆగ్రహం

ఆలయ రాజగోపుర ఆవరణతోపాటు జనం ఎక్కువగా ఉండే ప్రధాన ప్రదేశాలలో కటౌట్లు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి : బీజేపీ

దుండిగల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, బీఆర్ఎస్ కార్యాలయం రహదారికి 20 గుంటలు భూమిని ఆక్రమించుకున్న స్థలాన్ని కాపాడాలని పెద్దఎత్తున దుండిగల్, గండిమైసమ్మ మండలం కార్యాలయం ముందు బీజేపీ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్మాణం చేపట్టడంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుల సహకారంతోనే జరిగిందన్నారు. అలాగే దుండిగల్ తహసీల్దార్ ఈ కబ్జాపై చర్యలు తీసుకోకుండా, ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్టు ఇచ్చారని మండిపడ్డారు.

దీనికి సంబంధించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కాలయాపన చేస్తున్న తహసీల్దార్‌ను ఇక్కడ నుంచి బదిలీ చేయాలని నినాదాలు చేశారు.

మండల కార్యాలయం డోర్‌కు నాయకులు ఓపెన్ లెటర్‌ను అంటించారు. సర్వే నంబర్లు 120, 156 డీపోచంపల్లి, 227, 131 బహదూర్‌పల్లి, 453, 454, 323 దుండిగల్, 214 చర్చిగాగిల్లాపూర్, 166/9(1)472 బౌరంపేట, 170 మల్లంపేట, 684 దుండిగల్‌లో ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.



మండల కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై దేశద్రోహ కేసు నమోదు చేయాలి: ఎన్ఎస్‌యూఐ

షాపూర్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని తెలంగాణ ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు వరుణ్‌చౌదరి డిమాండ్ చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గొల్ల జాన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకత్వం తరచూ రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై, దేశస్వాతంత్ర్యంపై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యంపై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందన్నారు. గతంలో కూడా జాతీయ పతకాన్ని ఎగురవేయకుండా అవమానించారని మళ్లీ ఇప్పుడు తమ నిజ స్వరూపాన్ని చాటుకున్నారన్నారు. భగవత్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా తెలంగాణ విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సాపూర్ రహదారిలో మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ట్రాఫిక్ నియమాలను పాటించాలి : అల్వాల్ ట్రాఫిక్ సీఐ

పేట్‌బషీరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని మెట్రో మాల్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముగ్గురు ప్రయాణం, సెల్‌ఫోన్, మద్యం సేవించి, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై, దానివల్ల జరిగే ప్రమాదాలను సీఐ నాగరాజు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనం నడిపించాలని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ఏదైనా ప్రమాదం జరిగితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.